సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 2 జూన్ 2024 పేజీలు 8

# కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కిం వు ప్రక్రియకు సంబంధించిన అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని, కౌంటింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. శనివారం నిజాం కాలేజీలో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియో జకవర్గం రిటర్నింగ్ అధికారులతో కలిసి ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై ఆయన విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా లో హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలకు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఈనెల 4న చేపట్టనున్నట్లు తెలిపారు.జిల్లాలో 13 లోకేషన్లలో 16 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఓట్ల లెక్కింపు కు జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్లో 20 టేబుల్స్, మిగతా అసెంబ్లీ సెగ్మెంట్లలో 14 టేబుల్స్ చొప్పున ఏర్పాటు చేశామని తెలిపారు. ఓట్ల లెక్కింపు యాకుత్పురా అసెంబ్లీ సెగ్మెంట్ లో అత్యధికంగా 24 రౌండ్లు, చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్లో అత్యల్పంగా 15 రౌండ్లు జరుగుతుం దన్నారు.కౌంటింగ్ కేంద్రాలలోకి ఎలాంటి వస్తువులు,

మిగతా 2లో

## నిరుద్యోగుల తిరుగుబాటుకు మునుపే

# గ్రూప్ వన్ వాయిదా వేయాలి

### బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జూన్ 9న జరగబోయే గ్రూప్ వన్ ప్రిలిమ్స్ ను వెంటనే వాయిదా వేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఇదే రోజు హిందుస్థాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ (హెచ్ ఏ ఎల్), ఇంటిలిజెన్స్ బ్యూరో (ఐ బి ) పరీక్షలు ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుద్యోగుల పట్ల బాధ్యతగా వ్యవహరించి వారి డిమాండ్ కు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో గ్రూప్ వన్ ఆశావాదులు, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, జేఏసీ నాయకులు ఎండి అన్వర్, నిరుద్యోగ బస్సు యాత్ర కన్వీనర్ ఈశ్వర్, మిత్ర, బీసీ నాయకులు అనంతయ్య, సతీష్ లతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక 11 సంవత్సరాల అనంతరం జరుగుతున్న గ్రూప్ వన్ పరీక్ష పైన లక్షలాదిమంది నిరుద్యోగులు గంపెడు ఆశలతో తమ ప్రిపరేషన్ను కొనసాగిస్తున్నారని అన్నారు. కానీ జూన్ 9న గ్రూప్ వన్ తో పాటు హెచ్ఏఎల్, ఐబి పరీక్షలు కూడా జరగనుండడంతో నిరుద్యోగులు సంకట స్థితిలో పడిపోయారని ఆవేదన చెందారు. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలు, సమగ్ర నిర్వాహణ లోపాలతో రెండుసార్లు వాయిదా పడిన పరీక్షను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి నిర్వహిస్తున్న నేపథ్యంలో నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించాలని అన్నారు. నూతన రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు క్యాలెండర్ పరంగా జరగక, లక్షలాదిమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మరో నెల గ్రూప్ వన్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా ఎన్నికల వాతావరణం నెలకొన్న సందర్భంగా రాజస్థాన్, కర్ణాటక, కేరళ ,ఉత్తర ప్రదేశ్

మిగతా 2లో



# ఆవిష్కార్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

## టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : ఇంటర్ బోర్డు నిబంధనలను విస్మరించి కళాశాలలో చదవని విద్యార్థికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరవ్వడానికి తప్పుడు అటెండెన్స్ చూపించి ఇంటర్ బోర్డు ను మోసం చేసిన ఆవిష్కార్ జూనియర్ కళాశాలపై క్రిమినల్ కేసులు పెట్టాలని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ,ఒక్కరోజు కూడా కళాశాలకు వెళ్లని విద్యార్థి వార్షిక పరీక్షలకు ఎలా హాజరయ్యారని..? ప్రశ్నించారు.కరీంనగర్ లోని ఒక ప్రైవేటు కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకున్న విద్యార్థికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ పరిధిలోని ఆవిష్కరణ జూనియర్ కళాశాల నుండి 2024 మార్చిలో నిర్వహించిన మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలకు ఎలా హాజరవుతారని దీనికి విద్యార్థి యొక్క అటెండెన్స్ ఏ విధంగా చూపిస్తారని ఆయన మండిపడ్డారు.ఈ కళాశాలపై సమగ్ర విచారణ జరపాలని ఇంటర్మీడియట్ విద్యా అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికిని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ఈ కళాశాలపై చర్యలు తీసుకొని తప్పుడు హాజరు శాతం చూపించిన కళాశాలపై క్రిమినల్ కేసులు పెట్టి కళాశాల గుర్తింపు రద్దు చేయాలని రవీందర్ డిమాండ్ చేశారు.లేనిపక్షంలో నిరసన కార్యక్రమం ఉద్యృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివానంద్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి అజయ్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శులు చౌట గణేష్, పృూఎథ్వి చౌహాన్,వినయ్, హరికృూఎష్ణ, మహేష్, తదితరులు పాల్గొన్నారు..

## ఐజిఐ సర్టిఫికేషన్‌తో ఎక్స్‌క్లూజివ్ పోల్కీ కలెక్షన్‌తో ఎకె ఫైన్ జ్యువెల్స్ హైదరాబాద్‌లో మొదటి స్టోర్



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : పోల్కిస్, డైమండ్స్, రత్నాలు, జడౌ మరియు వూసల ఆభరణాల కోసం మీ విశ్వసనీయ గమ్యస్థానంగా ఉన్న ఫైన్ జ్యువెల్స్, 36 జూబ్లీహిల్స్ హైదరాబాద్ను వునఃప్రారంభిస్తున్నట్లు ప్రకటించినందుకు తమకు ఎంతో సంతోషంగా ఉందని ఏ కే ఫైన్ సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు . నూతన అభిరుచి మరియు శ్రేష్ఠత పట్ల నిబద్ధత, ఏ . కే ఫైన్ జ్యువెల్స్ తమ అద్భుతమైన ఆభరణాల బ్రాండ్ను తాజా, వినూత్న డిజైన్లు మరియు చక్కటి ఆభరణాల భవిష్యత్తును ఆలింగనం చేసుకుంటూ దాని గొప్ప వారసత్వాన్ని గౌరవించే విధానంతో పరిచయం చేయడానికి సంతోషిస్తున్నామన్నారు. ఏ . కే ఫైన్ జ్యువెల్స్ ఎల్లప్పుడూ చక్కదనం, నైవుణ్యం మరియు నాణ్యతకు పర్యాయపదంగా ఉంటుంది, వారు ఈ కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినప్పుడు, బ్రాండ్ ఈ ప్రధాన విలువలకు అంకితం చేయబడింది, మా సేకరణలోని ప్రతి భాగం కళాత్మకత మరియు అందం యొక్క అత్యున్నత ప్రమాణాలను కలిగి ఉండేలా చూసుకుంటుంది. మీరు ఇష్టపడే క్లాసిక్ ఆకర్షణను నిలువుకుంటూ సమకాలీన పోకడలను ప్రతిబింబించే పోల్కీ ఆభరణాల యొక్క కొత్త శ్రేణిని ఆవిష్కరించడం ద్వారా ఫైన్ జ్యువెల్స్ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. సాంప్రదాయ మరియు ఆధునిక డిజైన్ల సమ్మేళనాన్ని కలిగి ఉన్న ఫైన్ జ్యువెల్స్ కొత్తగా క్యూరేటెడ్ సేకరణను అన్వేషించండి. అద్భుతమైన పోల్కీ మరియు సంక్లిష్టమైన బ్రైడల్ సెట్ల నుండి సొగసైన రోజువారీ దుస్తులు వరకు, జీవితంలోని విలువైన క్షణాలను జరువుకోవడానికి మా ఆభరణాలు రూపొందించబడ్డాయి. ప్రతి భాగం నాణ్యత మరియు ఆవిష్కరణల పట్ల మా నిబద్ధతకు నిదర్శనం, మీరు ఎల్లప్పుడూ అధునాతనత మరియు శైలితో మెరుస్తున్నారని నిర్ధారిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఎకె ఫైన్ జ్యువెల్స్ నుండి మిస్టర్ యుగల్ పర్వానీ మాట్లాడుతూ మా వునఃప్రారంభంలో భాగంగా, మేము మీ ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా వ్యక్తిగతీకరించిన సేవలతో మా కస్టమర్ అనుభవాన్ని మెరుగుపరుస్తున్నాము. మీరు కస్టమ్-డిజైన్ చేసిన ముక్క కోసం వెతుకుతున్నా, సరైన బహుమతిని ఎంచుకోవడంలో సహాయం కావాలన్నా లేదా ఆభరణాల కొనుగోలుపై నివుణుల సలహా కావాలన్నా, తమ ప్రత్యేక బృూఎందం అందిస్తుందని పేర్కొన్నారు.

# జలమండలి డైరెక్టర్ శ్రీధర్ బాబు ఘనంగా పదవీ విరమణ

### ముఖ్యఅతిథిగా హాజరైన ఎండి సుదర్శన్ రెడ్డి




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ గా పదవీ విరమణ చేస్తున్న శ్రీధర్ బాబుకు.. జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ సభ్యులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఖైరతాబాద్ లో ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎండీ మాట్లాడుతూ.. రిటైర్మెంట్ అనేది జీవితంలో ఒక భాగమన్నారు. మన ఉద్యోగ సమయంలో మనం ఏం చేశామో గుర్తు చేసుకోవడానికి..భవిష్యత్తులో ఏం చేయాలో నిర్ణయించుకునే రోజు అన్నారు. ఇంజినీర్ గా, డైరెక్టర్ గా శ్రీధర్ బాబు జలమండలికి అందించిన సేవల్ని కొనియాడారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. జలమండలిలో పనిచేయడం తన అదృూఎష్టమన్నారు. బోర్డు ఉద్యోగులంతా తనకు ఒక కుటుంబంలా మారారన్నారు. రింగ్ మెయిల్ లాంటి పెద్ద ప్రాజెక్టుల రూపకల్పనలో పాలు పంచుకోవడం తనకు ఎంతో సంతృూఎప్తి ఇచ్చిందని తెలిపారు. జలమండలిలో పనిచేయడం ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. పని విషయలో రాజీ పడకుండా.. నిజాయతీ, అంకిత భావం, వంద శాతం శ్రద్ధ పెట్టడం వల్ల సక్సెస్ అవుతామని వివరించారు. బోర్డు ఉద్యోగులు శ్రీధర్ బాబుతో తమకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆపరేషన్స్ డైరెక్టర్-1 అజ్మీరా కృూఎష్ణ, రెవెన్యూ డెరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్ డైరెక్టర్-2 స్వామి, జేఈఏ ప్రతినిధులు, సభ్యులు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు

# హనుమాన్‌కు ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం

రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్.. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని డివిజన్‌లోని హనుమాన్ స్టోన్ కట్టర్ బస్తీ శ్రీ శిరిడీ సాయిబాబ ఆలయంలో కొలువు దీరిన హనుమాన్ దేవాలయంలో శనివారం స్వామి వారికి అభిషేకం, చందనం సమర్పణ, ఆకు పూజ లాంటి ప్రత్యేక పూజలు చేసి భక్తులు తరించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. ఆలయ ధర్మకర్త వేముల యాదవ్ మాట్లాడుతూ టెంపుల్ స్థాపించిననాటి నుండి ప్రతీ గురువారం సాయిబాబకు ప్రత్యేక అభిషేకం , హోమం సమర్పించడంతో పాటు భక్తుల సహకారంతో గత 28 యేండ్లుగా ప్రతీ గురువారం అన్నదాన కార్యక్రమం జరుపుతున్నాము. ఈ నెల 6వ తేది గురువారం శనీశ్వరుడి జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భరత్ ప్రసాద్, వేముల వెంకటేష్ , స్థానిక నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు



### నిరుద్యోగుల తిరుగుబాటుకు మునుపే

# గ్రూప్ వన్ వాయిదా వేయాలి

**మొదటి పేజి తరువాయి :** వంటి రాష్ట్రాలు సైతం పరీక్షలను వాయిదా వేశాయని గుర్తు చేశారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం సైతం తమ చేతిలో ఉన్న ఈ పనిని నిరుద్యోగుల కోరిక మేరకు వాయిదా వేస్తే దేశవ్యాప్తంగా జరగనున్న పోటీ పరీక్షల్లో పాల్గొని ఉద్యోగాలను సంపాదించే అవకాశం తెలంగాణ బిడ్డలకు కలుగుతుందని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ వన్, గ్రూప్ 2, గ్రూప్ త్రీ, లలో సైతం పోస్టులను పెంచి నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రూప్ వన్ ఆశావాదుల కోరిక మేరకు తిరుగుబాటు జరగకముందే వాయిదా వేయాలని కోరారు. లేకుంటే అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభు త్వం మళ్లీ ఎదుర్కోవాల్సి వస్తుందని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలబడాలని కోరారు. పోస్టులు పెంచి నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు రిటైర్ అవుతున్న ఖాళీలు భర్తీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం దిగి రాకుంటే ప్రగతి భవన్ ,చలో సెక్రటేరియట్ ల ముట్టడికి నిరుద్యోగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సౌత్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ... గ్రూప్ వన్ ఆశావాదులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండును అంగీకరించకుంటే తాము గ్రూప్ వన్ ఆశావాదులతో కలిసి నిరాహార దీక్షకు సిద్ధపడతామని హెచ్చరించారు.

# కౌంటింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి



**మొదటి పేజి తరువాయి :**

మొబైల్ ఫోన్లు అనిమతి లేదని స్పష్టం చేశారు. ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని, మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందని తెలిపారు. కౌంటింగ్ కేం ద్రాల వద్ద పటిష్టమైన మూడంచల భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందిని జూన్,4న ఉదయం 5:30 నుండి 6 గంటలలోగా అబ్జర్వర్ సమక్షంలో రాండమైజేశన్ చేసి టేబుల్ వారీగా కేటాయిస్తారని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఒక అబ్జర్వ ను కేటాయిం చారని తెలి పారు. అబ్జర్వర్ టేబుల్ వద్ద ఇద్దరు మైక్రో అబ్జర్వ ర్లు ఉం టారని, ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూప ర్వైజ ర్, కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఉంటారని తెలి పారు. పొలిటికల్ పార్టీల ఏజంట్ల సమక్షంలో 4న ఉద యం స్ట్రాంగ్ రూములను తెరవడం జరుగుతుందని తెలి పారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మూడు అసెంబ్లీ సెగ్మెంట్ కేంద్రా లలో సపరేట్ హాలులో జరుగుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లోని కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన చార్మినార్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ సెంటర్ ప్రో.రాం రెడ్డి ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ లో ఏర్పాటు చేసిన సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు కేంద్రంలో జరుగుతుందని తెలిపారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ బై ఎలక్షన్ కు సంబంధించి సికింద్రాబాద్ లోని సిఎస్ఐఐ టి, వెస్లీ కాలేజ్ లో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో జరుగుతుందని వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు లేని మిగితా అసెంబ్లీ ఈవీఎం ఓట్ల లెక్కింపు అన్నిచోట్ల ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు . పోస్టల్ బ్యాలెట్ ఓట్లకెక్కింపు ఉన్న నియోజక వర్గరం లో ఈ వి ఏం ఓట్ల లెక్కింపు ఉదయం 8.30 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.అబ్జర్వర్ సమక్షంలో ఐదు వీవీ ప్యాట్స్ రాండమ్ గా ఎంపిక చేసి పోలింగ్ స్టేషన్ స్లిప్పులను లెక్కిస్తారని తెలిపారు. జిల్లాలో ఓట్ల లెక్కింపుకు 1200 మంది కౌంటింగ్ సిబ్బందిని, వెయ్యి మందికి పైగా ఇతర సిబ్బందిని నియమించామన్నారు. ప్రతి రౌండ్ పూర్తవగానే ఎంకోర్ యాప్ లో డాటా నమోదు చేయడం జరుగుతుందని, ప్రతి కౌంటింగ్ కేంద్రం వద్ద అఫీషియల్ కమ్యూనికేషన్ రూమ్, మీడియా సెంటర్, పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రోనాల్డ్ రోస్ వివరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా ఎన్నికల అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, హైదరాబాద్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

